తేది :11.02.2022

# యూరియా లభ్యత పై పత్రికా ప్రకటన

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రబీ 2021-22 గాను, అన్ని పంటలకు అవసరమైన యూరియా 9.00 లక్షల మెట్రిక్ టన్నుల పంపిణీకి ప్రణాళిక చేయగా, తేదీ 01.10. 2021 నాటికి 2.38 లక్షల మెట్రిక్ టన్నులు ప్రారంభ నిల్వలు ఉన్నాయి.
- 01.10. 2021 నుండి 11.02.2022 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 6.99 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం కాగా, రబీ సీజన్ ప్రారంభ నిల్వల తో కలిపి మొత్తం 8. 11 (2.38+5. 73) లక్షల మెట్రిక్ టన్నులు రైతులకు అందుబాటులో తేవడం జరిగింది.
- 01.10. 2021 నుండి 11.02.2022 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో యూరియా-6.17 లక్షల మెట్రిక్ టన్నులు, విక్రయాలు జరపగా, 11.02.2022 నాటికి , మొత్తం 1.93 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఆర్. బి. కె. లలో, కో ఆపరేటివ్ సొసైటీలలో, మార్క్ ఫెడ్ మరియు రిటైల్/హోల్ సేల్, కంపెనీ గోదాములలో రైతాంగానికి అందుబాటులో ఉన్నవి.
- పైన తెలిపిన యూరియా నిల్వలతో పాటుగా ఫిబ్రవరి నెలకు గాను రాష్ట్రానికి 1.48 లక్షల మెట్రిక్ ట న్నులు భారత ప్రభుత్వం వారు కేటాయింగా, ఈ రోజు కు 86,830 మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి చేరినవి .
- పై కేటాయించిన యూరియాను తూర్పు & పశ్చిమ గోదావరి, గుంటూరు, నెల్లూరు మరియు మరియు ఉత్తర తీర ప్రాంత జిల్లాలైన శ్రీకాకుళం , విజయనగరం జిల్లాలకు 3.2.2022 నుండి 11.2.2022 వరకు మొత్తం 48,811 మెట్రిక్ టన్నులు (IFFCO -16,918 మెట్రిక్ టన్నులు, CIL -16,491 మెట్రిక్ టన్నులు, IPL - 15,402 మెట్రిక్ టన్నుల ఇంపోర్టెడ్ యూరియా) అత్యధిక ప్రాదిపదికన సరఫరా చేయటం జరిగినది.
- పై కంపెనీ ల యూరియా తో పాటుగా, కర్మాగారాలలో ఉత్పత్తి అయ్యే దేశీయ యూరియా (indigenous) 38,000 మెట్రిక్ టన్నులు, KRIBHCO , NFCL , RCF , NFL , MFL , S.P.I.C కంపెనీ ల నుండి రాష్ట్రము లోని అన్ని జిల్లాలకు సరఫరా చేయటం జరిగినది. ఫిబ్రవరి నెల లో 11. 02. 2022 వరకు మొత్తం 86,830 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలకు సరఫరా చేయటం జరిగింది.
- రబీ 2021-22 గాను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 10,778 ఆర్ బి కె ల ద్వారా 1.95 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల సరఫరా లక్ష్యం కాగా 1.99 లక్షల మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులను 11. 02. 2022 వరకు సరఫరా చేయడం జరిగింది మరియు 1.70 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను ఆర్ బి కె ల నుండి రైతాంగం కొనుగోలు చేశారు. ఇంకా 29,000 మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులు ఆర్ బి కెలలో అందుబాటులో ఉన్నవి.

**జిల్లా వారీగా యూరియా అవసరం , సరఫరా , పంపిణీ నిల్వల వివరాలు (మెట్రిక్ టన్నులు )**

| వ . సం . | జిల్లా పేరు | గత రబీ వాడకం (2020-21) | ఈ రబీ అవసరం (2021-22) | ఈ రబీ 11/2/2022 వరకు అవసరం | ఈ రబీ 11/2/2022 వరకు లభ్యత | ఈ రబీ 11/2/2022 వరకు పంపిణీ | ప్రస్తుత నిల్వ (11.02.2022) | ఫిబ్రవరి 2022 అవసరము | కేంద్రం కేటాయింపు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | శ్రీకాకుళం | 27522 | 37005 | 26543 | 27043 | 19688 | 7355 | 5525 | 7400 |
| 2 | విజయనగరం | 20237 | 25000 | 20432 | 21537 | 15452 | 6085 | 5390 | 6900 |
| 3 | విశాఖపట్నం | 13333 | 11577 | 8466 | 14434 | 10783 | 3650 | 1752 | 3350 |
| 4 | తూర్పు గోదావరి | 89408 | 94234 | 70178 | 82778 | 67728 | 15050 | 19335 | 25690 |
| 5 | పశ్చిమ గోదావరి | 116560 | 103394 | 82655 | 111712 | 80852 | 30860 | 16784 | 20290 |
| 6 | కృష్ణ | 73949 | 71217 | 51398 | 69126 | 46798 | 22328 | 14199 | 9720 |
| 7 | గుంటూరు | 162313 | 153670 | 118402 | 138662 | 108832 | 29830 | 30374 | 14800 |
| 8 | ప్రకాశం | 66231 | 71517 | 61464 | 65327 | 48866 | 16462 | 7356 | 8000 |
| 9 | యస్ పి యస్ ఆర్ నెల్లూరు | 112539 | 109963 | 97058 | 107976 | 92111 | 15865 | 10879 | 14800 |
| 10 | కర్నూలు | 68375 | 89697 | 66931 | 69862 | 52869 | 16993 | 14138 | 13725 |
| 11 | అనంతపురము | 33657 | 35331 | 25964 | 30905 | 20755 | 10150 | 5824 | 7125 |
| 12 | వై యస్ ఆర్ కడప | 35277 | 40965 | 29715 | 30255 | 22002 | 8253 | 6442 | 8700 |
| 13 | చిత్తూరు | 46038 | 56430 | 40243 | 41637 | 31102 | 10534 | 9709 | 7550 |
| | మొత్తము | 865439 | 900000 | 699449 | 811254 | 617838 | 193416 | 147707 | 148050 |

**రాబోవు వారంలో వివిధ జిల్లాలకు యూరియా సరఫరా ప్రణాళిక:**

**1. ఉత్తర కోస్తా జిల్లాలు :**

ఈ రబీ సీజన్లో ఫిబ్రవరి మాసానికి గాను ఉత్తర కోస్తా జిల్లాలకు 10,916 మెట్రిక్ టన్నులు ప్రణాళిక చేయగా ఇప్పటి వరకు 7,200 మెట్రిక్ టన్నులు సరఫరా చేయగా , మిగులు రాబోవు వారం రోజులలో నిర్దేశించిన ప్రాంతాలకు సరఫరా కై చర్యలు తీసుకోబడినవి.

- CIL - 2600 మెట్రిక్ టన్నులు (శ్రీకాకుళం -1300 MTs +విజయనగరం -1300 MTs ) ఫిబ్రవరి 13 వ తేదీ వరకు నిర్దేశించిన ప్రాంతాలకు చేరుతుంది.
- NFCL -2600 మెట్రిక్ టన్నులు (శ్రీకాకుళం -1300 MTs +విజయనగరం -1300 MTs ) ఫిబ్రవరి 16 వ తేదీ వరకు నిర్దేశించిన ప్రాంతాలకు చేరుతుంది.
- RCF - 2200 మెట్రిక్ టన్నులు (శ్రీకాకుళం -1100 MTs +విజయనగరం -1100 MTs) ఫిబ్రవరి 16 వ తేదీ వరకు నిర్దేశించిన ప్రాంతాలకు చేరుతుంది.
- IPL - 2000 మెట్రిక్ టన్నులు (శ్రీకాకుళం -1000 MTs +విజయనగరం -1000 MTs ) గంగ వరం పోర్ట్ నుంచి రోడ్డు ద్వారా సరఫరా చేయబడుచున్నది.

## 2. తూర్పుగోదావరి జిల్లా:

జిల్లాకు 25690 మెట్రిక్ టన్నులు, ఫిబ్రవరి మాసానికి ప్రణాళిక చేయగా, 18,940 మెట్రిక్ టన్నులు సరఫరా చేయటం జరిగింది మిగులు రాబోవు వారం రోజులలో సరఫరా కై చర్యలు తీసుకోబడినవి.

- IFFCO - 2600 మెట్రిక్ టన్నులు ఈరోజు కాకినాడ పోర్ట్ లొ లోడింగ్ జరిగి 12.2 .22 జిల్లాకు చేరును.
- RCF - 500 మెట్రిక్ టన్నులు ఫిబ్రవరి 13 వ తేదీ వరకు జిల్లాకు చేరుతుంది.
- NFL -1300 మెట్రిక్ టన్నులు , IPL -2600 మెట్రిక్ టన్నులు , CIL -1600 మెట్రిక్ టన్నులు , RFCL - 1300 మెట్రిక్ టన్నులు మొత్తం - 6800 మెట్రిక్ టన్నులు , పోర్ట్ లో రేక్ ల కొరకు క్యూ లో ఉన్నవి.

## 3. పశ్చిమ గోదావరి జిల్లా :

జిల్లాకు 20290 మెట్రిక్ టన్నులు, ఫిబ్రవరి మాసానికి ప్రణాళిక చేయగా, 19,274 మెట్రిక్ టన్నులు సరఫరా చేయటం జరిగింది, రాబోవు వారం రోజులలో సరఫరా కై ప్రణాళిక.

- ఇఫ్కో-2600 మెట్రిక్ టన్నులు , ఈరోజు లోడింగ్ జరుగుచున్నది రేపటికి(12.2.2022) జిల్లాకి చేరుతుంది.
- RCF - 650 మెట్రిక్ టన్నులు ఫిబ్రవరి 13 వ తేదీ వరకు జిల్లాకు చేరుతుంది.
- KRIBHCO -2600 మెట్రిక్ టన్నులు , ఈరోజు లోడింగ్ జరుగుచున్నది ఫిబ్రవరి 15 వ తేదీ వరకు జిల్లాకు చేరుతుంది.
- NFL -1300 మెట్రిక్ టన్నులు, పోర్ట్ లో రేక్ ల కొరకు క్యూ లో ఉన్నవి.

## 4. గుంటూరు జిల్లా:

జిల్లాకు 14,800 మెట్రిక్ టన్నులు, ఫిబ్రవరి మాసానికి ప్రణాళిక చేయగా, 13,774 మెట్రిక్ టన్నులు సరఫరా చేయటం జరిగింది, రాబోవు వారం రోజులలో సరఫరా కై ప్రణాళిక.

- MFL -1300 మెట్రిక్ టన్నులు ఫిబ్రవరి 15 వ తేదీ వరకు జిల్లాకు చేరుతుంది.
- KRIBHCO -2600 మెట్రిక్ టన్నులు ఫిబ్రవరి 18 వ తేదీ వరకు జిల్లాకు చేరుతుంది.
- IPL -2600 మెట్రిక్ టన్నులు పోర్ట్ లో రేక్ ల కొరకు క్యూ లో ఉన్నవి.

## 5. యస్.పి.యస్. ఆర్ .నెల్లూరు :

జిల్లాకు 14,800 మెట్రిక్ టన్నులు, ఫిబ్రవరి మాసానికి ప్రణాళిక చేయగా, 8377 మెట్రిక్ టన్నులు సరఫరా చేయటం జరిగింది, రాబోవు వారం రోజులలో సరఫరా కై ప్రణాళిక.

- NFCL -1300 మెట్రిక్ టన్నులు ఎరువుల రేకు తరలింపులో ఉన్నది, ఫిబ్రవరి 12 వ తేదీ వరకు జిల్లాకు చేరుతుంది.
- CIL -2000 మెట్రిక్ టన్నులు కృష్ణ పట్నం పోర్ట్ నుంచి రోడ్డు ద్వారా సరఫరా చేయబడుతున్నది .

- కావున రైతు సోదరులకు తెలియపరుచునది ఏమనగా, రాష్ట్ర ప్రభుత్వము ఎప్పటికప్పుడు భారత ప్రభుత్వము ఎరువుల శాఖ వారి సహకారముతో రైతులకు కావలసినంత యూరియా ను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకొంటున్నది. రైతు సోదరులు యూరియా అందదు అని ఆందోళనతో ఒకేసారి ఎక్కువ మొత్తములో కొనుగోలు చేయకుండా అవసరమైన మేరకు మాత్రమే కొనుగోలు చేయవలసినదిగా తెలియపరచడమైనది.

వ్యవసాయ కమీషనర్

ఆంధ్ర ప్రదేశ్ , గుంటూరు